


APTEL/2015/65279

# Vన్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక

e-mail : vnewsmachilipatnam@gmail.com
e-mail : vnewsindia@gmail.com

Postal Reg.No. MPM/L22/VNEWS/19-21




సంపుటి : 6 సంచిక : 309 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 17-05-2020 ఆదివారం పేజీలు :4 వెల : రూ.3/-

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి: పవన్

**(విన్యూస్, హైదరాబాద్):** : కరోనా సమయంలో బాధ్యతలు విస్మరించిన ప్రజాప్రతినిధుల గురించి ప్రజలకు తెలియజేయాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీ నేతలను కోరారు. కడప జిల్లా నాయకులతో పవన్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన తెలుగువారి గురించి ఎంపీలు మాట్లాడటం లేదని పవన్ మండిపడ్డారు. ఎర్ర చందనం తరలిపోతున్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలోని పండ్ల తోటల రైతులు తీవ్ర నష్టాల్లో ఉన్నారని.. వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్థిక శక్తి లేకపోయినా తోటివారిని ఆదుకోవాలనే మంచి మనసు జనసైనికుల్లో ఉందని.. జనసైనికులే పార్టీకి ఇంధనమని పవన్ పేర్కొన్నారు.

**వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి..**

ఆర్టీసీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపుపై పవన్ కల్యాణ్ స్పందించారు. ఆర్టీసీ పొరుగు సేవల ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.



ఉద్యోగ భద్రతపై నెలకొన్న భయాందోళనలు తొలగించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. 'సుమారు 7,600 మంది పొరుగు సేవల ఉద్యోగులు ఆర్టీసీని నమ్ముకుని జీవిస్తున్నారు. ఈ విభాగంలోకి వచ్చే ఉద్యోగుల జీతాలు రూ. 6 వేల నుంచి రూ.15 వేలు మాత్రమే. లాక్‌డౌన్ కొనసాగుతున్న కాలంలో జీతాలు చెల్లించకపోతే వారు జీవనం ఎలా సాగిస్తారు? ఈ కష్ట కాలంలో ఉద్యోగులను తొలగించొద్దు అని కేంద్ర ప్రభుత్వం కూడా స్పష్టంగా చెప్పింది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు తక్షణమే వేతన బకాయిలు చెల్లించి.. ఉద్యోగ భద్రత హామీని రాతపూర్వకంగా ఇవ్వాలి' అని పవన్ ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రజలను కాల్చుకుని తింటున్న జగన్ ప్రభుత్వం: మాజీ మంత్రి కొల్లు

### -ఘోరాతి ఘోరంగా, ఇష్టానుసారం విద్యుత్ ఛార్జీలు పెంచేసారు

### -ప్రభుత్వ దోపిడీ విధానాలపై అంచలంచెలుగా ఉద్యమిస్తాం

### -ప్రెస్ మీట్ లో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

**(విన్యూస్, మచిలీపట్నం) :** ప్రజలను కాల్చుకుని జగన్ ప్రభుత్వం తింటోందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గతంలో వందల్లో వచ్చిన బిల్లులు నేడు వేలల్లో వస్తున్నాయని ఆయన విమర్శించారు. శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో నాలుగైదు రెట్ల పెంపుతో బిల్లులు వచ్చాయని, కరోనాతో పస్తులుంటున్న ప్రజలను ప్రభుత్వం ఆదుకోవడం లేదన్నారు. ఇష్టారాజ్యంగా విద్యుత్ బిల్లులు పెంచేస్తే పేదోడు ఎక్కడ నుండి తెచ్చి కట్టాలి..? మరోపక్క హౌస్, వాటర్ టాక్స్ కట్టకపోతే వడ్డీలు కట్టాలని ప్రజలపై ఒత్తిడి చేయడం దుర్మార్గమన్నారు. కష్టకాలంలో అసరా ఉండాల్సిన ప్రభుత్వం ప్రజల్ని దోచుకుంటుందన్నారు. ప్రభుత్వ దోపిడీ విధానాలపై సీఎం జగన్, మంత్రులు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. గతంలో చంద్రబాబు ఐదేళ్ల పాలనలో ఒక్క పైసా కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదన్నారు. విద్యుత్ లోటులో ఉన్న రాష్ట్రంలో అనేక సంస్కరణలతో మిగులు విద్యుత్‌ను తీసుకువచ్చామన్నారు. విద్యుత్ బిల్లుల పెంపుపై టీడీపీ ఆధ్వర్యంలో అంచలంచెలుగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. హౌస్, వాటర్ టాక్స్ చెల్లింపులకు సమయం వచ్చి దశల వారీ కట్టించుకోవాలని, ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా పాలన చేస్తున్నారని కోర్టు మొట్టికాయలు వేస్తున్నా



ప్రభుత్వ విధానాలు మారడం లేదన్నారు. బిల్డ్ ఏపీ పేరుతో ప్రభుత్వ ఆస్తులన్నింటినీ అమ్మేసి భవిష్యత్తు తరాలకు ఏం మిగిలుస్తారని ప్రశ్నించారు. పేదవాడి ఇళ్ల స్థలాల పంపిణీలోనూ అవకతవకలే అని ఎద్దేవా చేశారు. భూముల కొనుగళ్లలో పెద్ద ఎత్తున అవకతవకలకు ప్రభుత్వం పాల్పడుతోందని విమర్శించారు. కొన్న భూములకు చెల్లింపులు చేయొద్దంటూ కోర్టు చెప్పడం అవకతవకలకు సాక్షాత్కారమన్నారు. ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ కార్మికుల తొసగింపుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆర్టీసిని కాపాడుతామని చెప్పిన సీఎం జగన్ నేడు ఉన్నపలంగా 6400 మంది ఆర్టీసీ ఔటా సోర్సింగ్ ఉద్యోగుల్ని తొలగించడం గర్హనీయం అని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో భాగస్వామ్యం చేస్తామని చెప్పి నేడు తొలగింపు చర్యలు దౌర్భాగ్యం అన్నారు. మరో పక్కన ఆర్టీసీ ఛార్జీలు పెంచమని చెబుతూనే ఛార్జీలు పెంచుతున్నారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపు, ఛార్జీల పెంపుపై సీఎం జగన్ సమాధానం చెబుతారా..? సంబంధిత శాఖ మంత్రి సమాధానం చెబుతారా..? అని ప్రశ్నించారు. 6400 మంది కుటుంబాలు రోడ్డున పడ్డాయి, మరో పక్కన లాక్ డౌన్ కారణంగా పనులు లేవు, ఈ క్రమంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించి వారి పొట్ట కొట్టారన్నారు. యేడాది కాలంలో వ్యవస్థలన్నింటినీ నాశనం చేశారు, పేద ప్రజల ఉసురు కొట్టుకుంటున్న జగన్ సర్కారు ఒక పక్క విద్యత్ ఛార్జీల పెంపు, హౌస్ టాక్స్ ఇలా అన్ని రకాలుగా ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారన్నారని విమర్శించారు.

## భౌతిక దూరం పాటిస్తూ కార్యకలాపాలు నిర్వహించుకోవాలి: సీఎం జగన్

**(విన్యూస్, అమరావతి) :** కరోనా పట్ల ప్రజల్లో ఉన్న ఆందోళన, భయం పూర్తిగా తొలగిపోయేందుకు.. ఎటువంటి చర్యలు తీసుకోవాలన్న అంశంపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కరోనా సోకిన వారి పట్ల వివక్ష చూపడం సరికాదని.. ఇలాంటి వైఖరిలో మార్పుతీసుకురావాలన్నారు. వైరస్ లక్షణాలు ఉన్న వాళ్లు స్వయంగా ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. అదే విధంగా లాక్‌డౌన్ నిబంధనల నేపథ్యంలో భౌతిక దూరం పాటిస్తూ కార్యకలాపాలు నిర్వహించుకునేలా దుకాణదారులే ముందుకు వచ్చే పరిస్థితిని తీసుకు రావాలన్నారు. కోవిడ్-19 నియంత్రణ చర్యలపై సీఎం జగన్ శనివారం సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ సీఎం ఆళ్ల నాని, వ్యవసాయశాఖ మంత్రి కన్నబాబు, సీఎస్ నీలం సాహ్నీ, డీజీపీ గౌతం సవాంగ్, వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డితో పాటు పలువురు అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

**విలేజ్ క్లినిక్స్ స్థాయికి కోవిడ్ పరీక్షలు..**

"కరోనా లక్షణాలు ఉన్నాయని తెలియగానే ప్రజలు పరీక్షలతో పాటు... వైద్యం చేయించుకోవడానికి ముందుకు రావాలి. తద్వారా వైరస్ వ్యాప్తిని అరికట్టగలుగుతాం. ఈ విషయం గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలి. ఇక కరోనా లక్షణాలు కనిపించగానే వైరస్ ఉన్నదీ లేనిదీ ఒక వ్యక్తి ఎలా నిర్ధారించుకోగలుగుతారు అన్నది కూడా చాలా ముఖ్యం. ఆ వ్యక్తి ఎవర్ని సంప్రదించాలి? ఎలా సంప్రదించాలి? అన్న దానిపై ఒక పటిష్టమైన యంత్రాంగం అవసరం. ప్రతి ఇంటికీ ఒక కరపత్రం పంచాలి.

కరోనా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వైరస్ సోకినట్లు అనుమానం వస్తే.. ఎవర్ని సంప్రదించాలన్న దానిపై పూర్తి వివరాలను కరపత్రంలో పొందుపరచాలి. ప్రజలు తమంతట వారే ముందుకు రావడం ద్వారా పరిస్థితిలో మార్పు వస్తుంది. కరోనా రావటం తప్పు కాదని, అది పాపం కాదనే విషయాన్ని ప్రజలకు గట్టిగా తెలియజేయాలి. వారి వైఖరిలో మార్పు రావాలి. ఇప్పుడు ఇవన్నీ ఎంతో ముఖ్యమైనవి. భవిష్యత్‌లో విలేజ్ క్లినిక్స్ స్థాయికి కోవిడ్ పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలి" అని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

**జాగ్రత్తలు పాటిస్తూ తిరిగి కార్యకలాపాలు**

"దుకాణాల్లో భౌతిక దూరం పాటించేలా చేయడానికి దుకాణదారులే ముందుకు వచ్చే పరిస్థితి రావాలి. తమ దుకాణం ముందు తామే వృత్తాలు గీసుకునేలా అవగాహన కల్పించాలి. కోవిడ్ విస్తరించకుండా జాగ్రత్తలు తీసుకుంటూనే, తిరిగి కార్యకలాపాలు ప్రారంభించాలి. ఎక్కడెక్కడ ఎలాంటి విధానాలు పాటించాలన్న దానిపై స్టాండర్డ్ ఆపరేషన్ ప్రోటోకాల్స్ (ఎస్ఓపీ) తయారు చేయాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా బస్సుల్లో పాటించాల్సిన ప్రోటోకాల్స్‌ను రూపొందించాలని ఆదేశించారు. రెస్టారెంట్లు, మాల్స్‌లో క్రమ, క్రమంగా తిరిగి కార్యకలాలు మొదలయ్యేలా ఎస్ఓపీ తయారు చేయాలి" అని ఆదేశించారు.

**వలస కూలీలపై సీఎం జగన్ ఉదారత**

మండుటెండలో పిల్లా, పాపలతో కాళ్లకు కనీసం చెప్పులు



కూడా లేకుండా నడుస్తున్న వలస కూలీల పరిస్థితిని చూసి సీఎం జగన్ చలించిపోయారు. ఈ క్రమంలో.. ఇతర రాష్ట్రాల నుంచి ఏపీలో ప్రవేశించి... రహదారుల మీదుగా నడుచుకుంటూ వెళ్తున్న ఇతర రాష్ట్రాల వలస కూలీల స్థితిగతులపై సమావేశంలో ఆయన చర్చించారు. మానవీయ కోణాన్ని కూడా మర్చిపోవద్దని.. రాష్ట్రం గుండా వెళ్తున్న వలస కూలీలపై ఉదారత చూపాలన్నారు. వలస కూలీలు కోసం బస్సులు తిప్పడానికి సిద్ధంకావాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం విధి, విధానాలు తయారు చేయాలని.. వలస కూలీలను టిక్కెట్టు కూడా అడగవద్దని ఆదేశాలు జారీ చేశారు.

అదేవిధంగా నడిచివెళ్తున్న వలస కార్మికులు ఎక్కడ తారసపడినా వారిని బస్సులు ఎక్కించి రాష్ట్ర సరిహద్దుల వరకు ఉచితంగా తీసుకువెళ్లాలని మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఇదివరకు ఆదేశించిన విధంగా వలస కూలీలకు భోజనాలు, తాగు నీరు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రోటోకాల్స్ పాటిస్తూ నడిపే బస్సుల్లో వలస కూలీలకు 15 రోజుల పాటు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు.

**పెరుగుతున్న డిశ్చార్జీలు**

గడచిన 24 గంటల్లో రాష్ట్రంలో 48 కేసులు నమోదైనట్లు అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. "కొత్తగా నమోదైన 48 కేసులలో 31 కేసులు కోయంబేడు మార్కెట్‌కు సంబంధించినవి. కర్నూలు, అనంతపురం జిల్లాల్లో డిశ్చార్జి సంఖ్య బాగా పెరిగింది. నిన్న ఒక్కరోజే 101 మంది డిశ్చార్జి అయ్యారు. కృష్ణా, కర్నూలులో టెస్టింగ్ కెపాసిటీని మరింత పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నాం"అని పేర్కొన్నారు. ఇక లాక్‌డౌన్ ఎగ్జిట్ వ్యూహంగా వైద్య పరంగా ఎలాంటి విధానాలను అసరించాల్సిన దానిపై సమావేశంలో చర్చించారు.

**సమర్థ యంత్రాంగం ఏర్పాటు చేయండి**

"వ్యవసాయ రంగంలో రైతు భరోసా కేంద్రాలు కీలక పాత్ర పోషించబోతున్నాయి. మార్కెట్ ఇంటెలిజెన్స్ విధానం, మార్కెట్ ఇంటర్‌వెన్షన్ విధానం ఈ రెండు కూడా చాలా ముఖ్యమైనవి. ఈ రెండు విషయాల్లో సమర్థవంతంగా రైతు భరోసా కేంద్రాలు పని చేయాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం లోపాలు లేకుండా పనిచేసే సమర్థ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి"అని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

## దేశవ్యాప్తంగా 85 వేలు చేరిన కరోనా కేసులు

**(డిల్లీ) :** ప్రపంచాన్ని కరోనా వైరస్ అల్లకల్లోలం చేస్తూనే ఉంది. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దాదాపు 213 దేశాల్లో ఈ వైరస్ ఉనికి చాటింది. రోజురోజుకు కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతూనే ఉన్నాయి. మరణాల సంఖ్య తగ్గడం లేదు. లక్షల్లో ప్రజలు మృత్యువాత పడుతున్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు 4628561 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 308645 మంది ప్రాణాలు కోల్పోయారు. 1758080 మంది కరోనా నుంచి కోలుకొని డిశ్చార్జ్ అయ్యారు. అయితే ప్రపంచం లో కరోనా నుంచి కోలుకొని బయట పడుతున్న వారి సంఖ్య పెరుగుతుండడం ఊరట కలిగిస్తోంది.

**అమెరికాలో విజృంభణ**

అగ్రరాజ్యం అమెరికాను కరోనా వదలడం లేదు. కరోనా వైరస్ రోజురోజుకు విజృంభిస్తూనే ఉంది. అక్కడ పాజిటివ్ కేసుల సంఖ్య 1484285కు చేరాయి. ఇప్పటివరకు కరోనాతో 88507మంది మరణించారు.

ఇక స్పెయిన్ లో 2.74 లక్షల మంది రష్యాలో 2.62 లక్షలు బ్రిటన్ లో 2.36 లక్షలు ఇటలీలో 2.23 లక్షల కేసులు నమోదయ్యాయి. బ్రెజిల్ జర్మనీ ఫ్రాన్స్ ఇరాన్ టర్కీ దేశాల్లో కరోనా తీవ్రత ఎక్కువగా ఉంది.

భారతదేశంలో కరోనా వైరస్ విస్తరిస్తూనే ఉంది. తాజాగా 24 గంటల్లో దేశంలో కొత్తగా 3970 కేసులు నమోదయ్యాయి. దీంతో దేశంలో కరోనా కేసుల సంఖ్య 85940కి చేరింది. గత 24 గంటల్లో 103 కరోనా వైరస్ మరణాలు సంభవించాయి. దీంతో దేశంలో మొత్తం కరోనా మరణాల సంఖ్య 2753కి చేరింది.

## బొగ్గు రంగానికి గుత్తాధిపత్యాన్ని తొలగించిన కేంద్రం

**(దిల్లీ) :** బొగ్గు రంగంలో ప్రభుత్వానికి ఉన్న గుత్తాధిపత్యాన్ని తొలగిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించేందుకు గానూ ఈ చర్యలు తీసుకున్నామన్నారు. దీంతో పాటు రక్షణ ఉత్పత్తుల తయారీలో ఎఫ్‌డీఐల పరిమితిని 49 శాతం నుంచి 75 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. దీంతో పాటు మరో ఆరు విమానాశ్రయాలను ప్రైవేటుకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్‌లో భాగంగా నాలుగో విడత ప్యాకేజీ వివరాలను మంత్రి మీడియాకు వెల్లడించారు. బొగ్గు, ఖనిజాలు, రక్షణ ఉత్పత్తులు, ఏరో స్పేస్ మేనేజ్‌మెంట్, పవర్ డిస్ట్రిబ్యూషన్, స్పేస్, అటామిక్ ఎనర్జీకి సంబంధించి మొత్తం 8 రంగాల్లో కీలక సంస్కరణలు తీసుకొస్తున్నట్లు తెలిపారు. వాటికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.

**'బొగ్గు'లో గుత్తాధిపత్యం తొలగింపు**

బొగ్గు రంగంలో ప్రభుత్వానికి ఉన్న గుత్తాధిపత్యాన్ని తొలగిస్తున్నాం. ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నాం. క్యాపిటివ్ మైనింగ్‌కు మాత్రమే ఇంతకుముందు అనుమతి ఉండేది. ఇప్పుడు ఆ నిబంధనలు తొలగిస్తున్నాం. ఇప్పుడు ఎవరైనా బొగ్గు వేలంలో పాల్గొనొచ్చు. బొగ్గును బహిరంగ మార్కెట్‌లో



విక్రయించుకోవచ్చు. 50 బ్లాక్స్ తక్షణమే కేటాయిస్తున్నాం. బొగ్గు తవ్వకాలు, మౌలిక వసతుల కల్పనకు రూ.50వేలు కోట్లు కేటాయిస్తున్నాం. గడువు కంటే ముందుగా లక్ష్యాలను చేరుకున్న వారికి ప్రోత్సహాకాలు అందిస్తాం.

**ఖనిజ రంగంలోనూ..**

గనుల రంగంలో సరళీకృత వ్యాపార విధానాలను తీసుకొస్తున్నాం. 500 మైనింగ్ బ్లాకులను బహిరంగ వేలం ద్వారా కేటాయిస్తాం. బాక్సైట్, బొగ్గు సంయుక్తంగా వేలం నిర్వహిస్తాం. మైనింగ్ నిర్వహణ విషయంలో స్టాంప్ డ్యూటీలను హేతుబద్ధీకరిస్తాం.

**ఎఫ్‌డీఐ పరిమితి పెంపు**

భద్రతా సిబ్బందికి అధునాతన రక్షణ సామగ్రి అందించాల్సిన అవసరం ఉంది. ఇదే సమయంలో మేకిన్ ఇండియాను బలోపేతం చేయాల్సి ఉంది. కొన్ని ఆయుధాల జాబితాను తయారుచేస్తాం. ఈ ఏడాది నుంచి వాటి దిగుమతిని నిలిపివేస్తాం. వాటిని స్థానికంగానే కొనుగోలు చేస్తాం. రక్షణ ఉత్పత్తుల తయారీలో ఉన్న ఎఫ్‌డీఐ పరిమితిని ఆటోమేటిక్ రూట్‌లో 49 నుంచి 75శాతానికి పెంచుతున్నాం.

## పల్నాడులో బ్లీచింగ్ పౌడర్ స్కామ్ 1000 కోట్ల రూపాయలకు పైగా జరిగింది: దీనిపై సిబిఐ ఎంక్వైరీ వేసి జైలుకు పంపాలి: యరపతినేని

**(విన్యూస్. పిడుగురాళ్ల):** పిడుగురాళ్ల, గురజాల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలుపుతూ.. శ్రీశైలం నుంచి కడప జిల్లా కి కృష్ణా జలాల్ని తీసుకెళ్లడం, పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని పెంచి అక్కడ లిఫ్ట్ ఇరిగేషన్ నెలకొల్పడం, మనకు కుడి కాలువకు రావాల్సిన కృష్ణా జలాల్ని గండికొట్టే ప్రక్రియను ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి స్టార్ట్ చేసాడు.కృష్ణా జలాల లో మనకు రావలసిన వాటాని కాపాడుకుని, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రాయలసీమకు త్రాగు నీరు, సాగునీరు ఇవ్వడం జరిగింది.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే పోతిరెడ్డిపాడును 40 వేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచి, కడప జిల్లాకు నీళ్ళు తీసుకు వెళ్లడం వల్ల, ఆ రోజు కుడి కాలువ నీళ్లు రాక, పల్నాడు ప్రజానీకం మొత్తం కూడా ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చింది.ఈరోజు కృష్ణా జలాల ని శ్రీశైలం నుండి తీసుకు వెళ్లడం వలన 11 లక్షల ఎకరాల ఆయకట్టు కూడా ప్రశ్నార్థకం అయ్యింది. ముఖ్యంగా పల్నాడు ప్రాంతంలో ఇటు గుంటూరు జిల్లా, ప్రకాశం జిల్లాల్లోని రైతాంగం పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.నీళ్లు వచ్చే పరిస్థితి లేక, పంటలు వేసే పరిస్థితి లేక, రైతులు చాలా ఇబ్బందులు పడి, ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని కలిపిస్తుంది ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం.ఈరోజు ప్రత్తి ,మిర్చి, వరి గాని నీటి సౌకర్యం లేకపోవడం వల్ల పంట పండించే పరిస్థితి రైతులకు ఉండదు. పూర్వకాలంలో లాగా జొన్నలు, సజ్జలు పండించుకునే పరిస్థితి కుడి కాలువ కింద ఉన్న పల్నాడు ప్రాంత రైతాంగానికి ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కల్పిస్తున్నారు.కేవలం సొంత జిల్లా పై ఉన్న మమకారంతో ఈరోజు పల్నాడు ప్రజలను దారుణంగా వంచించి, పల్నాడు రైతుల పొట్ట కొట్టే పరిస్థితి ఈరోజు ముఖ్యమంత్రి కల్పిస్తూ ఉన్నాడు.రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు ఎక్కడ కూడా పూర్తి చేయకుండా, ఈ రోజు కేవలం సొంత లాభం కోసం, సొంత స్కీములు పెట్టుకుని ప్రజల జేబులు కొల్లగొడుతూ ఉన్నాడు.పోలవరాన్ని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 70 శాతం పూర్తి చేస్తే, ఈ సంవత్సర కాలంలో పోలవరాన్ని కనీసం ఒక్క శాతం కూడా పూర్తి చేయలేదు మిగతా అన్ని ప్రాజెక్టులు కూడా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నాయి. పోతిరెడ్డిపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కడప జిల్లా



కి నీళ్ళు తీసుకువెళ్లే ప్రక్రియను ఆపాలి. లేకపోతే పల్నాటి ప్రజల తోటి పెద్ద ఎత్తున ఆందోళన కూడా చేస్తాం. పల్నాడు ప్రజల, రైతుల ప్రయోజనాల్ని కాపాడుకుంటాం. పార్టీలకు అతీతంగా పలనాడు రైతాంగం కూడా జగన్మోహన్రెడ్డి చేస్తున్న ఈ దారుణాన్ని అందరూ కూడా ఖండించి, మన హక్కుల్ని మనం కాపాడుకునే విధంగా మన కుడి కాలువ నుండి మనకు నీళ్లు వచ్చే విధంగా కూడా చేయటానికి మనమందరం ఈ ప్రభుత్వంపై పోరాటం చేయవలసిన అవసరం ఉంది.దారుణంగా పెంచిన కరెంటు బిల్లులను ప్రజలు ఎవ్వరూ కూడా కట్టవద్దులి.? 100 /-రూపాయల కరెంటు బిల్లు ఉంటే ? 2,000/- రూపాయలు బిల్లు వచ్చింది. పేద ప్రజానికాన్ని దారుణంగా వంచిస్తూ వుంది ఈ ప్రభుత్వం.గత ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటు వేసిన వాళ్ళు కూడా, ఈ రోజు వారి ఇంట్లో ఫ్యాన్ వేసుకోవడానికి కూడా భయపడే పరిస్థితి కి వచ్చారు.పల్నాడులో బ్లీచింగ్ పౌడర్ స్కామ్ ? 1000 కోట్ల రూపాయలకు పైగా జరిగింది. దీనిపై సిబిఐ ఎంక్వైరీ వేసి నిందితులని, జైలుకు పంపించాలి. దేశ ద్రోహం కింద కేసులు పెట్టాలి. డిలైట్ కెమికల్స్ బిల్లులను ఆపివేయాలని కలెక్టర్ గారు నిన్న ఉత్తర్వులు ఇచ్చారు. అలా కాకుండా, ప్రజల ఆరోగ్యాల్ని పణంగా పెట్టి చీటింగ్ చేశారు కాబట్టి, జాతి ద్రోహం కింద, దేశ ద్రోహం కింద కేసులు పెట్టి సిబిఐ విచారణకు అప్పగించాలి.మైనింగ్ మాఫియా, ఇసుక మాఫియా, గుట్కా మాఫియా, పేకాట క్లబ్బులు విచ్చలవిడిగా పల్నాడులో సాగుతూ ఉన్నాయి. దీనిని ప్రజలు అర్థం చేసుకుని వైసిపి అరాచకాలను ఎండ కట్టవలసిన అవసరం ఉంది.

# కుటుంబ వ్యవస్థకు కరోనా సవాళ్లు

మనిషి సంఘజీవిగా ఎదగడానికి ఊతమిచ్చే మొట్టమొదటి సామాజిక సంస్థ కుటుంబం. కొన్నేళ్లుగా కుటుంబ వ్యవస్థ బలహీనపడుతోంది. ప్రపంచవ్యాప్తంగా కుటుంబాల ప్రాముఖ్యాన్ని, ఆ వ్యవస్థలో వస్తున్న మార్పులను తెలియజేయడానికి ఐక్యరాజ్యసమితి 1993 మే 15న అంతర్జాతీయ కుటుంబ దినోత్సవానికి శ్రీకారం చుట్టింది. ఈ ఏడాది కరోనా ప్రపంచాన్ని చుట్టుముట్టిన తరుణంలో– 'అభివృద్ధిలో ఉన్న కుటుంబాలు: కోపెన్‌హేగెన్, బీజింగ్+25' అనే ఇతివృత్తాన్ని ఎంచుకుంది. ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో 25 ఏళ్ల క్రితం కోపెన్‌హేగెన్, బీజింగ్ సమావేశాల్లో కుటుంబ ప్రాధాన్యం, సామాజిక అభివృద్ధిలో దాని పాత్ర గురించి ప్రముఖంగా ప్రస్తావించింది. నేడు ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ మహమ్మారిని ఎదుర్కోవడానికి నాటి తీర్మానాలను ముందుంచుతూ అంతర్జాతీయ కుటుంబ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది.

ప్రపంచీకరణ నేపథ్యంలో అన్ని దేశాల్లో కుటుంబ వ్యవస్థలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. పట్టణీకరణ, పారిశ్రామికీకరణ ఊపందుకున్నాయి. సాంకేతిక రంగం విస్తరించింది. విద్య, ఉద్యోగ అవకాశాలు మెరుగయ్యాయి. ప్రజల జీవన ముఖచిత్రం మారింది. కుటుంబాల్లో సామాజిక బంధాల కన్నా ఆర్థిక బంధాలకు ప్రాధాన్యమిచ్చే తత్వం పెరిగింది. ఉపాధి నిమిత్తం జరిగే వలసలు కుటుంబ వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశాయి. సమష్టి కుటుంబాలు చిన్న కుటుంబాలుగా మార్పు చెందాయి. ఫలితంగా సంబంధాలు మరింత బలహీనపడ్డాయి. పిల్లలు ప్రేమానురాగాలకు, వృద్ధులు ఆలనాపాలనలకు దూరమవుతున్నారు. చైల్డ్ కేర్ కేంద్రాలకు, వృద్ధాశ్రమాలకు గిరాకీ పెరిగింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 65 శాతం కుటుంబాల్లోనే దంపతులు పిల్లలతో లేదా ఉమ్మడి కుటుంబం కింద జీవిస్తున్నారని ఐక్యరాజ్యసమితి పేర్కొంది. దీంతో వృద్ధుల సామాజిక భద్రత సమస్యగా మారిందని హెచ్చరించింది.

కరోనా విపత్తు సందర్భంగా కుటుంబాలు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రస్తావిస్తూ– ఐక్యరాజ్యసమితి తగిన సూచనలు చేసింది. పేదరికం పెరిగి, కుటుంబాలు ఒత్తిడికి లోనై మహిళలు, పిల్లలపై హింస పెచ్చరిల్లుతోంది. ఇంట్లో మహిళలపై పనుల భారం పెరిగింది. కుటుంబ సభ్యుల మధ్య సమానత్వం లేకుండా లింగ సమానత్వం సాధ్యం కాదని ఐక్యరాజ్యసమితి ఈ సందర్భంగా హితవు పలికింది. ఈ కఠిన సమయంలో 2020 కొవిడ్‌ను ఎదుర్కోవడానికి ప్రభుత్వ సామాజిక విధానాలు అత్యంత దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్న వ్యక్తులు, కుటుంబాల సంక్షేమంపై దృష్టి సారించే విధంగా ఉండాలనిబీ పిల్లలు, వృద్ధులు, దివ్యాంగులున్న కుటుంబాలకు అండగా నిలవాలని కోరింది. ఆర్థిక, సామాజిక విధానాల్లో మార్పు రావాలని సూచించింది.

భిన్నత్వంలో ఏకత్వ సూత్రాన్ని చాటుతున్న భారతదేశం– ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు పుట్టినిల్లు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు, నాగరికత పురోగతికి మన ఉమ్మడి కుటుంబ వ్యవస్థే పునాది. ప్రపంచవ్యాప్తంగా ఎన్ని మార్పులొచ్చినా– భారత్‌లో కుటుంబాలు అనాదిగా మన పూర్వీకుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, పద్ధతులను భవిష్యత్ తరాలకు అందజేసే వారసత్వ కేంద్రాలుగా తమ ఉనికిని నేటికీ కొనసాగిస్తున్నాయి. భారత్‌లో ఉమ్మడి కుటుంబాలు పలు కారణాలతో వ్యష్టి కుటుంబాలుగా మారినప్పటికీ– అనేక అంశాల్లో ఉమ్మడితత్వాన్ని కొనసాగిస్తున్నాయి. ఇదే నేడు కరోనాను జయించడానికి బలాన్నిస్తోంది.

కరోనా కాలంలో భారతీయ కుటుంబాల్లో సంభవించిన మార్పులు పరిశీలిస్తే– ధనిక, పేద తేడా లేకుండా సభ్యులంతా కుటుంబ జీవనంపై సమీక్షించుకునే అవకాశం దొరికింది. బయట విలాస, వినోద కార్యక్రమాలకు స్వస్తి పలికి కుటుంబంతో కలిసి జీవించడానికి అవకాశం ఏర్పడింది. కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, అనురాగాలు ఆప్యాయతలు పెరిగాయి. పరిశుభ్రతకు ప్రాధాన్యం పెరిగింది. కుటుంబంలో శ్రమిస్తున్న మహిళలను ఇంటిల్లపాదీ గౌరవించడానికి అవకాశం ఏర్పడింది. చిన్నపిల్లల చిరు పలుకులు, పెద్దవాళ్ల మాటలు వినే అవకాశం దొరికింది. కుటుంబ వ్యవస్థ బలపడటానికి ఇది ఒక శుభ పరిణామమని చెప్పవచ్చు కరోనా మహమ్మారి భారతీయ కుటుంబాలకు సవాళ్లనూ విసిరింది. మహిళలపై గృహహింస పెరగడం అందులో ముఖ్యమైంది. జాతీయ మహిళా కమిషన్‌కు పెద్దయెత్తున అందిన ఫిర్యాదులు దీనికి నిదర్శనంగా నిలిచాయి. పేద కుటుంబాల్లో చిన్నపిల్లల్లో పౌష్టికాహార లోపం, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలు వేధిస్తున్నట్లు ఐక్యరాజ్యసమితి అధ్యయనాలు పేర్కొంటున్నాయి. కరోనా వ్యాప్తిపై భయాందోళనలు పెరిగి కుటుంబాల్లో అభద్రతా భావం చోటుచేసుకుంటోంది. లాక్‌డౌన్‌వల్ల వలస కూలీల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. భారతీయ కుటుంబ జీవనశైలిలో కరోనా మార్పు తీసుకువస్తూ– ఆరోగ్యంపై స్పృహనూ పెంచింది. ఈ సంక్షోభం ముగిసిన తరవాతా ప్రతి కుటుంబం దీన్ని పాటిస్తే భవిష్యత్తులో ఎలాంటి విపత్తునైనా ఎదుర్కోగల శక్తియుక్తులను సాధించగలుగుతాం.

# అమ్మోనియా గ్యాస్ లీక్:ఆరుగురికి అస్వస్థత

**(విన్యూస్, కైకలూరు):** కృష్ణా జిల్లా కైకలూరు మండలం ఆలపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని సోమేశ్వరం గ్రామం శివారు శ్రీకాంత్ ఇంటర్నేషనల్ ఫ్యాక్టరీలో శనివారం తెల్లవారుజామున అమ్మోనియా గ్యాస్ లీకైంది. ఈ ఘటనలో నలుగురు కి అస్వస్థతకు గురయ్యారు. వారిని హుటాహుటిన కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నట్లు సమాచారం. ఈ సంఘటన పై గుడివాడ అర్ డి ఓ గేదల శ్రీనివాస కుమార్, సీఐ వై వి వి ఎల్ నాయుడు శ్రీకాంత్ ఇంటర్ నేషనల్ ఫ్యాక్టరీ లో గ్యాస్ లీకైన ప్రదేశాన్ని పరిశీలించారు.

# 200 మందికి భోజనం ప్యాకెట్లు పంపిణీ



**(విన్యూస్, కోడూరు) :** సామాజిక వేత్త కొండవీటి రామకృష్ణ ఆధ్వర్యంలో కోడూరు మండలంలో జరుగుతున్న మధ్యాహ్న భోజనం పంపిణీ కార్యక్రమం 44 వ రోజుకు చేరింది. శనివారం దేవకన్య తులసి కృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ కోడూరు వారి ఆర్థిక సౌజన్యంతో శనివారం మధ్యాహ్నం నిరుపేదలకు భోజనం పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ బిల్డర్ బచ్చు రాజా, కొండవీటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా 18వేలకు పెంచాలి...



**(విన్యూస్, కోడూరు) :** రైతు భరోసా కింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం 13500/- ఇస్తున్నాయి వాటిని 18,000 వేలకు పెంచాలని పంట రుణాలు ఇవ్వాలని పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోడూరు రైతు సంఘం నాయకులు సామాజిక దూరం పాటిస్తూ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి వేజెండ్ల శ్రీనివాసరావు, పోలాబతిన మోహన్‌రావు, రేపల్లె యోగ ప్రకాష్, చక్క వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో వితరణ



**(విన్యూస్, మచిలీపట్నం) :** లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో 44వరోజు సహాయ కార్యక్రమము జరిగింది. కరోనా పరిస్థితులు లాక్ డౌన్ వలన ఇబ్బందులు పడుతున్నా 50 మైనారిటీ ,పేద కుటుంబాలకు శనివారం ఉదయం మచిలీపట్నం బుట్టయ్యపేటలో వితరణ కార్యక్రమం యాక్సిస్ బ్యాంక్ పక్క స్థలము నందు జరిగింది. నేటి కార్యక్రమానికి దాతగా మచిలీపట్నం బుట్టయ్యపేట కి చెందిన పసుపులేటి ఫణి కుమార్ గారు (అమెరికా) దాతృత్వంతో ఈ కార్యక్రమం జరిగిందని ఫ్రెండ్ సర్కిల్ కన్వీనర్ లంకిశెట్టి బాలాజీ తెలిపారు. జన్మ భూమి పై అభిమానంతో మచిలీపట్నంలో రంజాన్ మాసం లో పేద వారు ఎవరు ఆకలితో ఉండకూడదని ఫణి కుమార్ వితరణ అందించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు భౌతిక దూరం పాటిస్తూ, మాస్కులు ధరించి కరోన మహమ్మారి నుండి మచిలీపట్నని రక్షించుకోవాలని 15వ వార్డ్ మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ అన్నారు.. ఈ సేవ కార్యక్రమంలో న్యాయవాది నున్న అరవింద్ కుమార్, లంకిశెట్టి హరినాద్ బాబు, సాయి సందీప్, మౌనిక,లంకిశెట్టి సంతోష్, విజయ కృష్ణ జన జాగృతి సంస్థ తరపున శికినం కాళిదాసు,సి. హెచ్. అదినారాయణ రావు, జి. నారాయణ రావు,ఈమని సతీష్ తదితరులు పాల్గొన్నారు..

# వైభవంగా ఆంజనేయ స్వామి కళ్యాణం



**(విన్యూస్, మచిలీపట్నం) :** ఫతుల్లాబాధ ఆంజనేయ స్వామి దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి కళ్యాణం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. అర్చకులే దంపతులుగా నిర్వహించారు. లోక కల్యాణార్థం స్వామి వారికీ విశిష్ట పూజలు నిర్వహించారు. సమస్త ప్రాణకోటికి కరోనా నుండి విముక్తి ప్రసాదించి ఆయురారోగ్యాలు అందించాలి అని స్వామి వారిని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చక స్వామి, సేవకులు గడ్డం రాజు, అనంత్, బాబు ,అర్చకులు పాల్గొన్నారు.

# అభినందనీయుడు రోషన్ కుమార్

**(వి న్యూస్, ఏలూరు):** కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారు చెరగని. వెలుగులో అవుతారు. అన్నారు పెద్దలు దానికి నిదర్శనం సొంగ రోషన్ కుమార్. ఎక్కడో అమెరికాలో ఉన్న ఆయన ఇక్కడ ప్రజలు కరోనా వైరస్ వ్యాప్తి వల్ల పేద ప్రజలు పడుతున్న కష్టాలకు స్పందించి కులమతాలకతీతంగా సహాయం చేస్తున్నందుకు సంతోషంగా ఉందని రోషన్ ను ప్రజలు అభినందిస్తున్నారు. గత 51 రోజులుగా లాక్ డౌన్ కారణంగా అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని తన మిషన్ హోప్ ఈ సంస్థ ద్వారా తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ నియోజకవర్గంలోనే కాక జిల్లాలోనే ఆదర్శంగా నిలిచారు. వివరాలలోకి వెళితే చింతలపూడి కి చెందిన సొంగ రోషన్ కుమార్ గత కొన్నేళ్లుగా సాఫ్ట్వేర ఇంజనీరుగా అమెరికాలో స్థిరపడ్డారు. మాతృ భూమి పై ఉన్న ప్రేమతో ఇక్కడి ప్రజలకు అనేక అభివృద్ధి పథకాలు చేపట్టి చింతలపూడి పరిసర ప్రాంతా లను అభివృద్ధి పరిచారు. ఇదే స్ఫూర్తితో గత 51 రోజులుగా లాక్ డోన్ సమయంలో ప్రజలు ఇబ్బంది పడకూడదని అన్ని వర్గాల పేద ప్రజలకు సహాయం చేస్తున్నారు. ఆపద లో ఆదుకుంటూ అందరి మన్ననలు పొందుతున్నారు. నిత్యవసర వస్తువులు కూరగాయలు బియ్యం తదితర సరుకులను నియోజకవర్గంలోని పేద ప్రజలకు ఇస్తున్నారు. జిల్లాలోని చింతలపూడి లింగపాలెం, కామవరపుకోట, జంగారెడ్డిగూడెం మండలాలతో పాటు ఏలూరులోని విలేకరులకు సైతం నిత్యావసర సరుకులు అందించి ఆదర్శంగా నిలుస్తున్నారు. విదేశాలలో ఉండి ఇక్కడ ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటూ ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న రోషన్ కుమార్ అభినందనీయులని ప్రజలు కొనియాడుతున్నారు.

# పిడుగురాళ్ల పట్టణ మరియు రూరల్ పోలీసులకు శానిటైజర్స్, కూల్ డ్రింక్స్, మాస్కులు పంపిణీలి

**(విన్యూస్. పిడుగురాళ్ల ):** పిడుగురాళ్ల పట్టణ మరియు రూరల్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం రాజుపాలెం మండలం బ్రాహ్మణపల్లి గ్రామస్తులు గుర్రాల పవన్ సౌజన్యంతో పిడుగురాళ్ల పోలీస్ లకు శానిటైజర్స్, మాస్కులు, శీతల పానీయాలను అందజేశారు. పిడుగురాళ్ల టౌన్ అండ్ రూరల్ ప్రాంతాల్లో ప్రజలను కరోనా మహమ్మారి నుండి రక్షించే క్రమంలో పోలీస్ డిపార్ట్మెంట్ అందిస్తున్న సేవలకు గాను రాజుపాలెం మండలం బ్రాహ్మణ పల్లి గ్రామ ప్రజల తరఫున శుక్రవారం రూరల్ సిఐ అత్తయ్య కు కరోనా సేఫ్టీ కిట్స్ అందజేశారు. అలానే డ్యూటీలో ఉన్న పోలీసులకు శానీటైజర్స్,మాస్కులు,శీతల పానీయాలు అందజేశారు. ఈ సందర్భంగా లాక్ డౌన్ నేపథ్యంలో ప్రజలు పోలీస్ డిపార్ట్మెంట్ కి సహకరించాలని పవన్ కోరారు.

# సత్యాగ్రహ దీక్ష విజయవంతం: బిసి రక్షక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కా చంద్రమోహన్

**(విన్యూస్, హైదరాబాద్) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లో చేర్చుకోవాలని కోరుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పిలుపుకు మద్దతుగా ఈరోజు సత్యాగ్రహ దీక్షను నాతోపాటు ఇంట్లోనే ఉండి సత్యాగ్రహ దీక్షలను చేపట్టిన మండల.నియోజకవర్గ.మరియు. జిల్లా నాయకులు అందరికీ నా యొక్క ధన్యవాదాలు ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య గారి ప్రియ శిష్యుడు బిసి రక్షక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కా చంద్రమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని సుమారు 7500 మంది ఫీల్డ్ అసిస్టెంట్లను అన్యాయంగా విధుల నుంచి తొలగించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారిని తిరిగి విధుల్లో చేర్చుకోవాలని గడిచిన 55 రోజులుగా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులకు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకపోయిందని జక్కా వెల్లడించారు.

# 22 డివిషన్లో కూరగాయల పంపిణి



**(విన్యూస్, మచిలీపట్నం) :** కార్పొరేషన్ 22వ డివిజన్ నందు కరోనా వైరస్ లాక్ డౌన్ కారణంగా నిరాశ్రయులైన నిరుపేదలకు డివిజన్ ఇంచార్జి కుంభ రవి కిరణ్ ఆధ్వర్యంలో నిత్యావసర కూరగాయలను మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు బొడ్డు నాగరాజు, 3వ డివిజన్ ఇంచార్జి సంకుల నాని, తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..!

# ఉపాధి పనులు పరిశీలన




**(వి న్యూస్ ఆగిరిపల్లి):** మండల కేంద్రమైన ఆగిరిపల్లి చిన్న ఆగిరిపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పనిచేయుచున్న కూలీలు కోవిడ్ 19 నిబంధనల ప్రకారం పని చేస్తున్నారా లేదా డ్వామా ఏ పి డి రమణ రావు పరిశీలించారు.

# వైయస్సార్ సిపి కార్పొరేటర్ అభ్యర్థి గవాస్కర్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు పంపిణీ



**(వి న్యూస్ ఆగిరిపల్లి):** 32డివిజన్ వైయస్సార్ సిపి కార్పొరేటర్ అభ్యర్థి గవాస్కర్ ఆధ్వర్యంలో డివిజన్ లోని పేదలకు ,రోజువారి కూలీలకు బియ్యం నిత్యవసర వస్తువులు, కూరగాయలు అందచేశారు. అనతరం ఆయన మాట్లాడుతూ కుమార్తె శ్రాన్వీ ఈషిత ఎనిమిదోవ జన్మదిన సందర్భంగా కరోనా దెబ్బతో ఉపాధి కోల్పోయిన వారికి ఈ నిత్యవసర సరుకులు అందచేసస్తునట్లు తెలిపారు. అయోధ్య నగర్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం గవాస్కర్ ఆధ్వర్యంలో లాక్ డోన్ కారణంగా ఇబ్బంది పడుతున్నా పేదలకు మరియు ఆటో కార్మికులకు బియ్యం మరియు నిత్యావసరాల కూరగాయలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడిసె శ్యామ్, పెద్దిరాజు అల్లూరయ్య, మూర్తిగారు వారాల వీరయ్య, దుర్గారావు, మహిళా నాయకురాళ్ళు పాల్గొన్నారు.

# పేదలకు ఆహార ప్యాకెట్లు పంపిణీ



**(విన్యూస్, మచిలీపట్నం):** పోలిశెట్టి వెంకట తాయారమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారులు శనివారం స్థానిక దత్త ఆశ్రమంలో పేదలకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.అన్న ప్రసాదం పాటు ప్రతి ఒక్కరికి మామిడి పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసుదేవ మెడికల్స్ అధినేత పోలిశెట్టి ప్రసాదు, వి న్యూస్ ఎడిటర్ ప్రేమ్ నాథ్, దత్తాశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

# కూరగాయల పంపిణీ



**(విన్యూస్, మచిలీపట్నం) :** కరోనా వైరస్ విపత్తు కారణంగా పేద వాడల్లోని ప్రజలకు సహాయ కార్యక్రమాలు మిషన్ అన్నపూర్ణ అనే నినాదంతో హెల్పింగ్ స్పాట్ సంస్థ గత 45 రోజుల నుండి చేస్తుందని హెల్పింగ్ స్పాట్ సంస్థ ప్రతినిధి భార్గవ్ అన్నారు.

ఈ సేవా కార్యక్రమాలు చూసి వేము కూడా మావంతు సహాయం చేస్తామని ప్రవాసాంధ్రుల జనసేన వాళ్ళు ముందుకొచ్చారని అన్నారు. ఈ రోజు స్థానిక విశ్వబ్రహ్మణ కాలనీలో నివసించే 150 కుటుంబాలకు ఇంటింటికి వెళ్లి కూరగాయల కిట్స్ పంపిణీ చేశామని తెలిపారు. ఈ కూరగాయల పంపిణీ కార్యక్రమం అనేక పేద ప్రాంతాలలో రాబోయే 20 రోజులు కొనసాగుతుందని అన్నారు.

ప్రతిరోజు జనసేన పార్టీ కార్యకర్తలు ఎదో ఒక రూపంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని లంకిశెట్టి బాలాజీ అన్నారు. ఎక్కడో అమెరికా లో ఉంటూ పుట్టిన ఊరికి మంచి చెయ్యాలి అని అనుకునే జనసేన ప్రవాసాంధ్రులు చాలమలశెట్టి బాలాజీ మరియు మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరు మాస్క్ లు ధరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి కోరారు.

హెల్పింగ్ స్పాట్ సంస్థ కి సపోర్ట్ చేయటం చాలా ఆనందంగా ఉందని జనసేన మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ అన్నారు. నిరంతరంగా సేవలు కోసాగించటం స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. ఇట్లాంటి మంచి సేవా కార్యక్రమాలకి తామెప్పుడు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. 8వ వర్డ్ జనసేన ఇంచార్జ్ మహేష్, చాలమలశెట్టి రమేష్, జనసేన లీగల్ అడ్వైసర్ శాంతి ప్రసాద్, హెల్పింగ్ స్పాట్ సంస్థ సభ్యులు చరణ్, గిరీష్, తదితరులు పాల్గున్నారు.

వి న్యూస్



# “”రాజ్యాంగబద్ధమైన ప్రాతినిధ్యపు హక్కులను అడ్డుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సామాజిక పోరాటం చేయండి.””-ఎఐడిఆర్ఎఫ్

**(విన్యూస్, విజయవాడ) :** వైద్యవిద్యలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులకు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న “”ఆల్ ఇండియా కోటాలో”” మొదటి రౌండ్ సీట్ల ఎలాట్మెంట్లో పూర్తిగా బిసి,ఎస్సీ,ఎస్టీలకు రాజ్యాంగబద్ధమైన ప్రాతినిధ్యపు హక్కులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భంగం కలిగించాయి.



**బేతాళ సుదర్శనం**
**ఆలిండియా దళిత రైట్స్ పోరం ఆంధ్ర ప్రదేశ్ విభాగానికి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు**

2020 సంవత్సరమునకు వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్ల భర్తీలో దేశవ్యాప్తంగా ఉన్నా 172 మెడికల్ కాలేజీలో 7981 పీజీ సీట్లు ఉన్నవి. అందులో జనరల్ కేటగిరీకి 6220 ఆరు సీట్లు కేటాయించారు. దేశ జనాభాలో 53% ఉన్న ఓబీసీలకు ఒక్కటంటే ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆర్టికల్ 340 ద్వారా ఇచ్చిన 27శాతం రిజర్వేషన్లకు పాతర వేయడమే.

సెంట్రల్ ఎడ్యుకేషనల్ విద్యాసంస్థలలో మరియు దేశంలోని వివిధ కాలేజీలు, యూనివర్సిటీలు కేంద్ర ప్రభుత్వ పరిధిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్లు 9354 ఉండగా అందులో జనరల్ కేటగిరికి 6913 సీట్లు కేటాయించారు. జనరల్ కేటగిరీలో ఫిజికల్ విత్ డిజాబుల్డ్ వారికి 124 సీట్లు కేటాయించబడినవి. మిగిలిన 2422 సీట్లలో బీసీలకు 369, ఎస్సీలకు 1385, ఎస్టీలకు 668 సీట్లు మాత్రమే కేటాయించడం అత్యంత దురదృష్టకరమైన, అవమానీయమైన, రాజ్యాంగానికి వ్యతిరేకమైన పరిపాలన విధానము.

ఆంధ్రప్రదేశ్లో ఉన్న 12 కాలేజీల్లో 499 సీట్లు ఆలిండియా కోటాలో ఉన్నవి. అందులో 366 సీట్లు జనరల్ కేటగిరికి కేటాయించి ఒక్క సీటు కూడా ఓబీసీలకు కేటాయించకపోవడం, తెలంగాణలో ఐదు కాలేజీలలో 230 సీట్లకుగాను 179 సీట్లు జనరల్ కేటగిరికి కేటాయించి ఒక్కటంటే ఒక్క సీటు కూడా ఓబీసీలకు కేటాయించకపోవడం దారుణమైన విషయం.

బీసీలకు ఇంత నష్టం జరుగుతున్నా, బీసీ నాయకులు నోరు మెదపకపోవడానికి గల కారణాలు ఏమిటి?

మెజారిటీ బీసీ,ఎస్సీ,ఎస్టీ నాయకులు రాజనీతి కలిగిన వాళ్ళు. అనగా వ్యక్తిగతంగా తామే లాభపడాలనుకునేవారు. వారికి రాష్ట్ర నీతి లేదు. అనగా తమ జాతి లాభపడాలనుకునే బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజాప్రతినిధులు ఒక్క శాతం కూడా లేరు.

విశాఖపట్నం ఎల్జీ పాలిమర్స్ దుర్ఘటనలో చనిపోయిన వారికి ఒక కోటి రూపాయలు ముఖ్యమంత్రిగారు ప్రకటించినప్పుడు మొత్తం సమాజం హర్షించింది. కానీ ఆ తదుపరి ప్రకాశం జిల్లాలో హైటెన్షన్ విద్యుత్ తీగలు తగిలి 12 మంది షెడ్యూల్ కులాల వారు చనిపోతే దానికి నష్టపరిహారంగా ఐదులక్షల రూపాయలు ప్రకటించినప్పుడు దానిని ఏ ఒక్క ఎస్సీఎస్టీబిసి రాజకీయ ప్రతినిధులు ఖండించకపోవడం వారికి రాష్ట్ర నీతి లేదు అని చెప్పటానికి ఒక సజీవ ఉదాహరణ. ఇప్పుడు బహుజన సమాజంలో రాజనీతి కలిగిన రాజకీయ ప్రతినిధులు ఉన్నారు తప్ప రాష్ట్రనీతి కలిగిన ప్రజాప్రతినిధులు నామమాత్రంగానే ఉన్నారు.

వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్లలో రాజ్యాంగబద్ధమైన ప్రాతినిధ్య హక్కులు పొందటానికి ఆల్ ఇండియా దళిత రైట్స్ ఫోరమ్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఒక పిల్ దాఖలు వేస్తుందని తెలియజేస్తున్నాము. రాష్ట్ర అధ్యక్షురాలు రేవులగడ్డ మణిసింగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బేతాళ సుదర్శనం ఈ విషయంలో మా వంతు ప్రయత్నం చేస్తామని మీకు తెలియజేస్తున్నాం.

**బీసీ, ఎస్సీ, ఎస్టీ సోదరులారా!**

భారతీయ జనతా పార్టీ మరియు రాష్ట్ర ప్రభుత్వాలు మిమ్ములను హిందూ మతవిశ్వాసాలలో ముంచి మీ ప్రాథమిక రాజ్యాంగపరమైన హక్కులను పూర్తిగా నిర్వీర్యం చేయడానికి కంకణం కట్టుకున్నాయి. మత విశ్వాసాల వలన మొత్తం సమాజానికి నష్టం జరుగుతుంది. మీరు మహాత్మ జ్యోతిరావు పూలే, సాహుమహారాజ్, పెరియార్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, త్యాగశీలి కాన్షీరామ్ మార్గంలో పోరాటం చేయకపోతే బహుజన సమాజం ఈ దుష్ట పరిపాలన నుండి తీవ్రంగా నష్టపోతుంది.

# పెడన పరిసర ప్రాంతాల్లో 350 మందికి వెజ్ కర్రీతో భోజనం పంపిణీ



**(విన్యూస్, పెడన) :** కరోనా లాక్ డౌన్ వల్ల ఆకలి బాధలతో పస్తులు ఉంటున్న నిరుపేద కుటుంబాలకు ఒక పూట అయినా భోజనం పెట్టాలి అనే ఉద్దేశంతో లాక్ డౌన్ మొదలైనప్పటి నుంచి సొంత పనులను సైతం పక్కన పెట్టి ప్రతి రోజు రుచికరమైన,క్వాలితో భోజనాన్ని పెడన పరిసర ప్రాంతాల్లో ఎండని సైతం లెక్కచేయకుండా వ్యాన్ పై తిరుగుతూ సుమారు 350 మందికి మాదెం నాగ కొండలరావు గారి సహకారంతో పంపిణీ చేయడం జరిగుతుంది. ఈ రోజు తోటమూల,కట్లపల్లి, బ్రహ్మపురం,బోరపతిపాలెం,పెడన పరిసర ప్రాంతాల్లో సుమారు 350 మందికి వెజ్ క్రర్రీతో భోజనం ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మోతుకూరి వెంకటేష్,అద్దంకి కొండబాబు,మోతుకూరి పాండురాజు,మోతుకూరి నరేష్ ,మాదెం దుర్గాప్రసాద్, మోద్దుగుమూడి వ్యాదవ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాల నుంచి నిత్యావసర సరుకులు సక్రమంగా పంపిణీ జరిగేనా? ఈ సారైనా తూకాల్లో మోసం చేయకుండా ఇస్తారా?

**(విన్యూస్, పులివెందుల) :** మైలవరం మండలంలోని రేషన్ దుకాణాలు నిత్యావసర సరుకులను ఈసారైనా సక్రమంగా పంపిణీ చేస్తారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు మైలవరం మండలంలో మొత్తం 31 రేషన్ దుకాణాలు ఉన్నాయి అవి కూడా వి ఆర్ ఏ వేలిముద్రలతో లింకు చేసి పంపిణీ చేస్తున్నారు వీఆర్ఏ ల కు తెలియకుండా డీలర్లు తూకాల్లో మోసం చేస్తూ పేద ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నారు కరోనా వైరస్ కారణంగా మార్చి నుంచి ఇస్తున్న ఉచిత బియ్యం లో నిత్యావసర సరుకులు తూకాలలో భారీగా తేడాలు వస్తున్నాయి రేషన్ డీలర్లు నిత్యావసర సరుకులను ప్రజలకు కు ఈచ్చేటప్పుడు తూకంలో మోసం చేస్తూ నోటి కాడ ముద్ద తీస్తున్నారు రేషన్ డీలర్లుపేద వారికి ఇచ్చే బియ్యంలో రెండు నుంచి మూడు కేజీలు తక్కువ ఈస్తున్నరని రెవెన్యూ డిపార్ట్మెంట్ వారికికంప్లైంట్ ఇచ్చినా కూడా వారు ఎలాంటి వారిలో చలనం కనబడలేదని మండల ప్రజలు వాపోతున్నారు దున్నపోతు మీద వర్షంకురుస్తునట్లు గానే రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారు ఎందుకంటే రేషన్ దుకాణాల నుంచి ప్రతి నెల రెవెన్యూ అధికారులకు భారీగా మామూళ్ళు చేరుతున్నట్టు విశ్వసనీయ సమాచారం అందుకే రేషన్ దుకాణాలపై ఎన్ని కంప్లైంట్లు వచ్చినప్పుడు కూడా వాటిని పరిష్కరించకుండా సమస్యగానే ఉంచుతున్నారు తప్ప రెవెన్యూ అధికారులు వాటిని పరిష్కరించాలని కనీస జ్ఞానం లేకపోవడం రేషన్ దుకాణాలపై జమ్మలమడుగు ఆర్డీవో దాదాపు పు30 దుకాణాలు ఎంఆర్ఓ 25 దుకాణాలు ఆర్ ఐ 10 .1 5 దుకాణాలువీఆర్వోలు ఆ గ్రామ పరిధిలో ఉన్న రేషన్ దుకాణాలపై నిరంతరం తనిఖీ చేస్తూ ఉండాలి కానీ ఏ ఒక్క రెవెన్యూ అధికారులు కూడా ఒక్క రేషన్ దుకాణంపై తనిఖీ చేయడం లేదు పొద్దుటూరు కు చెందినతూనికలు కొలతలు ఆధికారులు మాత్రం తనిఖీ చేస్తు పేదప్రజల కు న్యాయం చేస్తున్నారు ఏప్రిల్ 15వ తేదీన ఇచ్చిన శనిగల్లో వేపరాల గ్రామానికి చెందినడీలర్ %స్త్రుఅయిఅనెబత్ఖు% రంగయ్య పేద ప్రజలకు డబ్బా తో కలిసి అర్ధ కేజీ మాత్రమే పంపిణీ చేశాడు ఈసారైనా సరిగా చేస్తారు లేదా అనుమానం మండల ప్రజలకు కలుగుతుంది కేంద్ర ప్రభుత్వం మార్చి 22 నుంచి ప్రకటించింది పేదలకు ఉచితంగా పంపిణీ చేయమని రేషన్ డీలర్లకు నిత్యావసర సరుకులను ఇచ్చింది దీనిలో కూడా చాలామంది డీలర్లు మోసం చేస్తున్నారు తూకం లో పేద ప్రజలను మోసం చేస్తున్నారు కరోనా వైరస్ లో కూడా సక్రమంగా పంపిణీ చేయకుండా డీలర్లు నిత్యావసర సరుకులు ను పక్కదారి పడుతున్న టు విశ్వసనీయ సమాచారంఇకనైనా జిల్లా అధికారులు మైలవరం మండలంలోని రేషన్ దుకాణాల పే దూస్తి సారించింది పేద పజలకు నిత్య అవసరాలను సక్రమంగా పంపిణీ చేసేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు అక్రమాలకు పాల్పడిన డీలర్ల ను సస్పెండ్ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మాచర్ల కరోనా లక్షణాలతో వ్యాపారి మృతి

**(విన్యూస్, మాచర్ల) :** మాచర్ల పట్టణంలో ఎరువులు వ్యాపారం చేసే వ్యక్తి గత 6 రోజులుగా జ్వరంతో బాధ పడుతు శనివారం ఉదయం మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పోందుతూ మృతి చెందారు. కోద్ది రోజులుగా ప్రవేట్ వైద్యశాలలో చికిత్స పోందుతున్న వ్యాపారి శనివారం ఉదయం సిరియస్‌గా ఉండటంతో మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తీసుకేళ్ళారు. చికిత్స పోందుతూ మృతి చెందిన వ్యాపారికి కోవిడ్ పరీక్షలు చేయగా పాజిటివ్ లక్షణాలు కనిపించినట్లు తెలిసింది. తోలినాళ్ళలో బయటపడిన పాజిటివ్ కేసులు తప్పు గత 43 రోజులుగా ఎటువంటి పాజిటివ్ కేసులు నమోదు కాకపోవటం, పాజిటివ్ కేసులు నమోదు అయిన వారు కూడ నెగిటివ్ రిపోర్టుతో తిరిగి రావటంతో



నేడో రేపో రెడ్ జోన్ నుండి, అంక్షల కట్టడి నుండి పట్టణ ప్రజలు ఉపిరి పిల్చుకోవచ్చులే అనుకుంటుగా మరో పాజిటివ్ కేసు రావటం అధికారులను పట్టణ ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసింది. వ్యాపారి కుటుంబ సభ్యులను, సన్నిహితుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. 15వ వార్డులోని అతని నివాస ప్రదేశంలో, అతని వ్యాపారం ఉన్న ప్రాంతం చుట్టు ప్రక్కల అంక్షల విధించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. డిఎస్పి శ్రీహరిబాబు, తహశీల్దార్ చినవెంకయ్య, కమీషనర్ గిరికుమార్, సిఐ రాజేశ్వరరావు, అర్బన్ ఎస్.ఐ మోహన్, సంధ్యారాణిలు పర్యటించి బ్యారికేడింగ్ చేసి బందోబస్తు చేస్తున్నారు.

# మాచర్లలో అంక్షల సడలింపు లేనట్లేనా...

**(విన్యూస్, మాచర్ల) :** మాచర్ల పట్టణంలో మార్చి నెలలో పాజిటివ్ కేసులు వెలుగుచూడటంతో మొదలైన అంక్షలు నేటితో తోలిగిపోతున్నాయి అనే సమయంలో మరో వ్యక్తి కరోనా లక్షణాలతో మృతి నమోదు కావటంతో అధికారులకు పట్టణ ప్రజలకు తీవ్ర నిరాశ కల్గించింది. తిరిగి అదే ప్రాంతంలో అంక్షలు కోనసాగిస్తారా, పట్టణం అంతా ఉంటుందా అని ప్రజలు అందోళన చెందుతున్నారు. గత రెండు నెలలుగా వ్యాపారాలు లేక పలు సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు కోత్త కరోనా కేసుతో ఆవేదనకు గురి ఆవుతున్నారు. కరోనా లక్షణాలతో మృతి చెందిన వ్యక్తి పెద్దగా అటు,ఇటు తిరిగే వ్యక్తి కాదు. పోరుగు ఊర్లకు వెళ్ళి వచ్చిన వాడు కాదు. 65 సంవత్సరాలున్న వ్యక్తికి కరోనా పాజిటివ్ లక్షణాలు ఎలా వచ్చాయా అని స్థానికులలో చర్చ జరుగుతుంది. సాధారణ జ్వరం అనుకోని చికిత్స తీసుకుంటున్న వ్యాపారి చనిపోయిన తరువాత పరీక్షలు నిర్వహించగా, కరోనా పాజిటివ్ లక్షణాలు కనిపించటంతో వైద్య సిబ్బంది ఒకసారిగా ఉలిక్కి పడ్డారు. అతను ఆనారోగ్యంతో ఉన్నాడని తెలిసి పరామర్శకు వెళ్ళి వచ్చిన బంధువులు, ప్రభుత్వ వైద్యశాలకు తరలించేందుకు సహకరించిన వ్యక్తులు కుటుంబ సభ్యులు ప్రవేట్ వైద్యశాల, ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స అందించిన వైద్య సిబ్బంది, ఇతనితో పాటు కాలక్షేపం చేసే వారు అందరు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. రోజు సాయంత్రం పూట ఈ వ్యాపారి సహచర వ్యాపారులతో కలిసి, మెలిసి తిరిగటంతో వారు కూడ తాము ఎమైనా ఇబ్బంది పడవలసి వస్తుందా అని ఆందోళన చెందుతున్నారు.

# చిత్రావతి నీటిని విడుదల చేసిన ఎంపీ అవినాష్‌రెడ్డి

**(విన్యూస్, పులివెందుల):** పులివెందుల నియోజకవర్గం లోని లింగాల మండలం పార్నపల్లి వద్ద గల చిత్రావతి ప్రాజెక్టు నుంచి దిగువ ప్రాంతాలకు తాగునీటి అవసరాలు ఇతర వాటి కోసం నీటిని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి శనివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా చిత్రావతి డ్యాం వద్ద ధర్మవరం ఎమ్మెల్యే వెంకట్ రామిరెడ్డి తో కలిసి పూజలు నిర్వహించారు . అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ లింగాల మండల పరిధిలోని ప్రతి ఎకరాకు సాగునీరు, తాగునీరు , అందించి పంట పొలాలను సస్యశ్యామలం చేస్తామన్నారు. వ్యవసాయానికే అధిక ప్రాధాన్యతను కల్పిస్తూ రైతు ను రాజుగా



నిలబెట్టేందుకు జగనన్న ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తోందని, వాటిలో భాగంగానే రైతు భరోసా పథకం కింద సంవత్సరానికి 13500 రూపాయలను పెట్టుబడుల ఖర్చుల నిమిత్తం అందజేయడం జరుగుతుందని, అదేవిధంగా వ్యవసాయం పై మరింత అవగాహన కల్పించి అధిక దిగుబడులు పొందేందుకు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి తగు సూచనలను సలహాలను ఇచ్చేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల వైసీపీ ఇన్ చార్జ్ శివ ప్రకాష్ రెడ్డి ,మాజీ సర్పంచ్ రమేష్ ,అంబకపల్లె నాయకుడు బాబు రెడ్డి ఇతర వైసీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు .

# మాచర్లలో అంక్షలు తోలగిద్దాము అనుకున్నాము- ద్వామా పిడి శ్రీనివాసరెడ్డి



**(విన్యూస్, మాచర్ల) :** కరోనా పాజిటివ్ కేసులు నమోదు అయి 40 రోజులు దాటిన నేపద్యంలో అంక్షలు తోలగించేందుకు ఆలోచనలు జరుగుతున్నట్లు ద్వామా పిడి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆయన స్థానిక 15వ వార్డులో శనివారం సాయంత్రం కరోనా లక్షణాలతో మృతి చెందిన వ్యక్తి ఇల్లు, షాపు ఉన్న ప్రదేశాలను పరిశీలన చేసి అనంతరం విలేఖరులతో మాట్లాడారు. పాజిటివ్ వచ్చిన సదరు వ్యక్తులు కూడ కోలుకుని ఇళ్ళకు చెరుకోవటంతో పట్టణంలో అంక్షలు తోలగించేందుకు ఈ రెండు రోజులలో నిర్ణయం తీసుకుందామని అనుకుంటున్న నేపద్యంలో కోత్తగా కరోనా లక్షణాలతో వ్యక్తి మృతి చెందటంతో వెసులుబాటు నిలిచిపోయిందని ద్వామా పిడి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గతంలో జెండా చెట్టు ప్రాంతంలో అంక్షలు ఉన్న సమయంలో సహకరించిన ప్రజల అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఇప్పుడు కూడ ప్రజలు సహకరించి కరోనా వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు కలిసి రావాలని కోరారు. పిడి వెంట డిఎస్పి శ్రీహరిబాబు, తహశీల్ధార్ చినవెంకయ్య, కమీషనర్ గిరికుమార్, సిఐ రాజేశ్వరరావు, అర్బన్ ఎస్.ఐ మోహన్, మున్సిపల్ ఎఇ శ్యామూల్, సచివాలయ ఆడ్మిన్ శ్రీలక్ష్మి, వాలంటీర్లు పాల్గోన్నారు.

# గొడుగుపేట వెంకటేశ్వరస్వామి దేవస్థాన ఇఓగా షణ్ముఖం

**(విన్యూస్-మచిలీపట్నం):** మచిలీపట్నం గొడుగుపేటలోని పురాతన వేంచేసియున్న వేంకటేశ్వరస్వామి దేవస్థాన ఇఓగా నటరాజ షణ్ముఖం నియమితులయ్యారు. ఇప్పటి వరకు విజయవాడ దుర్గ గుడి దేవస్థానంనకు దత్తత గుడిగా ఉన్న ఈ దేవస్థానాన్ని దత్తత్‌నుంచి విడదీసి మళ్ళీ ఇఓను నియమించారు. ఇఓగా షణ్ముఖం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో దేవస్థానం పునర్నిర్మాణ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన వివరించారు.

# 100 రోజుల పని కార్మికులకు వసతులు కరువు: వ్యవసాయ కార్మిక సంఘం పరిశీలన



**( విన్యూస్ , పొన్నూరు ) :** ఎండలో మల మల మాడుతూ పని చేస్తున్నారు. దప్పిక తీర్చుకొనేందుకు నీళ్లు లేవు.మజ్జిగ లేవు.నిల్వ నీడ కోసం టెంటు లేదు.పాత కూలి రేటు తోనే పని చేస్తున్నారు. కూలి పెంచలేదు.పనిదినాలు పెంచలేదు.ఇది పనికి ఆహార పథకం కింద పని చేసే వ్యవసాయ కూలీలు దయనీయ పరిస్థితి అంటూ పొన్నూరు నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి షేక్ గౌస్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం గౌస్ నాయకత్వంలో వ్యవసాయ కార్మిక సంఘ కమిటీ పొన్నూరు మండలంలోని ములుకుదురు గ్రామంలో నడి నెత్తిన చేరిన ఎండలో పని చేస్తున్న పనికి ఆహార పథకం కార్మికుల పరిస్థితి ని స్వయంగా సమీక్షించారు.కమిటీ లో షేక్ గౌస్ తోపాటు సీపీఐ ములుకుదురు గ్రామ కార్యదర్శి కాటూరి బుల్లి వెంకటేశ్వర్లు,తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా షేక్ గౌస్ మాట్లాడుతూ పని చేసే కార్మికులు వద్ద పొలుగు పార తప్పా ఏమీ లేవన్నారు. మెడికల్ కీట్స్ కూడా లేవన్నారు. ఒక కార్మికురాలికి కాలిలో పొలుగు దిగబడితే పని వద్ద మెడికల్ కిట్ లేనందున ఆమెను పొన్నూరు లో ఆసుపత్రికి తరలించాల్సి వచ్చిందన్నారు.పని చేసే కూలీలు పట్ల ప్రభుత్వం ఇలా నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. అగ్రిగోల్డ్ భాదితులకు తక్షణం నష్ట పరిహారం చెల్లించాలని, మద్యపానం నిషేధించాలని గౌస్ డిమాండ్ చేశారు.

# అక్రమ మద్యం రవాణాకు పాల్పడితే చర్యలు:ఎస్పీ







**(విన్యూస్, మచిలీపట్నం) :** కరోనా వైరస్ ప్రభావంతో మద్యం దుఖాణాలు మూతపడతంతో మందు బాబుల కోసం అక్రమార్కులు ధనాశతో తెలంగాణా రాష్ట్రంలో తక్కువ ధరకు మద్యాన్ని కొనుగోలు చేసి వాహనాల ద్వారా జిల్లాలోకి తీసుకుని వచ్చి ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టేలా అధికధరలకు విక్రయాలు జరుపుతున్నారు. అక్రమ మద్యం నియంత్రణ కోసం జిల్లా యస్పీ రవీంద్రనాథ్ బాబు ఆధ్వర్యంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బృందాలను ఏర్పాటుచేసి అక్రమం మద్యం, ఇసుక రవాణాను కట్టడి చేయడంలో తనిఖీలను ముమ్మరం చేసి, అక్రమార్కుల ఆగడాలకు కళ్ళెం వేస్తున్నారు. అక్రమ మద్యం జాడలు జిల్లాలో ఏప్రదేశంలోనూ కనిపించరాదని, ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినవారిపై ఖఠినచర్యలకు ఉపక్రమించాలని జిల్లా యస్పీ రవీంద్రనాథ్ బాబు జిల్లాలోగల పోలీసు అధికారులకు, సిబ్బందికి అదేశాలు జారీచేశారు. యస్పీ ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను అప్రమత్తం చేస్తూ, నిఘాను మరింత పెంచి నిరంతరం పర్యవేక్షిస్తూ, మద్యందారుల కోసం జల్లెడపడుతున్నారు. తెలంగాణా రాష్ట్రం నుండి జిల్లాలో ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి అక్రమ మద్యం రవాణా చేసినట్లు ఆనవాలు కనిపించినా క్షణమాత్రం ఆలస్యం చేయకుండా చట్టప్రకారం కేసులు నమోదుచేస్తున్నారు. శనివారం మొత్తం మీద ఎక్సైజ్ కేసులు 44నమోదు కాగా లక్షా 75వేల రూపాయల విలువైన 689 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే 33 ద్విచక్ర వాహనాలు, 2 నాలుగు చక్ర వాహనాలు సీజ్ చేశారు. మొత్తం మీద 64 మందిని అరెస్టు చేశారు. అలాగే 15 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279